వెంకటాపురం(నూగూరు) : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత

వెంకటాపురం(నూగూరు)/వాజేడు/కన్నాయిగూడెం, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. శనివారం వెంకటాపురంతోపాటు వాజేడు, కన్నాయిగూడెంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం భద్రాచలానికి చెందిన బీఆర్ఎస్ అభిమాని ప్రకాశ్ బీఆర్ఎస్ గెలుపు కోసం స్వచ్ఛందంగా బైక్‌పై ప్రచారం చేస్తుండగా అతడిని కవిత అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, గూడవర్తి నర్సింహామూర్తి, మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, అధికార ప్రతినిధి డర్రా దామోదర్, సీనియర్ నాయకులు చిడెం రవికుమార్, వేల్పూరి లక్ష్మనారాయణ, జాగర శివాజీ, శాంతమూర్తి యాదవ్, మాజీ ఎంపీపీ అట్ట సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు పూజారి ఆదిలక్ష్మి, తుర్సం సూరిబాబు పాల్గొన్నారు. కన్నాయిగూడెంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, నాయకులు కావిరి చిన్నికృష్ణ, కుంచర్ల ముత్తయ్య, కుందారపు మల్లికార్జున్, మాంచాల లక్ష్మీనారాయణ, చిలుముల రాంబాబు, ఆలం రాంబాబు, అలెం ప్రభాకర్, పూజారి కిశోర్, మఠం వెంకటేశ్, దుర్గం నారాయణ, కావిరి సంతోష్, మావురి వెంకటయ్య, లక్ష్మయ్య, గ్రామాధ్యక్షులు రాంబాబు, నరేందర్, తిరుపతి, సుధాకర్, రాజగోపాల్, యూత్ అధ్యక్షుడు అశోక్, నర్సింగరావు, నాగార్జున్, పోలయ్య, దుర్గారావు, రవీందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండె చప్పుడు గులాబీ జెండా

- బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి
- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి
- ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 27 : తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు గులాబీ జెండా అని వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ 23వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గండ్ర జ్యోతి హాజరై గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడడానికి, రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిందన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధనకు ఒక్కడై బయలుదేరి, పార్టీని స్థాపించి 14 ఏండ్లపాటు తెలంగాణ ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఢిల్లీ మెడలు వంచి, తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. గోసడపతున్న తెలంగాణలో కేసీఆర్ సీఎంగా పగ్గాలు చేపట్టి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏండ్లలో తెలంగాణ అభివృద్ధి ఇతర దేశాలు, రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచిందన్నారు. అడగకుండానే అనేక పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలను ఆదుకున్నారన్నారు. కేసీఆర్ పుట్టించిన గులాబీ జెండా కార్మిక, కర్షకుల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. అధికార పార్టీ నాయకుల మాటలు, మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. వారికి సరైనా సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, అధికార పార్టీ నాయకుల కుట్రలు, కుతంత్రాలకు బలైపోయి జైలుపాలైనా బీఆర్ఎస్ కార్యకర్త కట్ల పూర్ణచందర్ కుటుంబ సభ్యులను గండ్ర జ్యోతి పరామర్శించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి కారల్ మార్క్స్ కాలనీలోని పూర్ణచందర్ ఇంటికి వెళ్లి వారిలో మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, కౌనిలర్లు జక్కం రవికుమార్, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, నూనె రాజు పటేల్, మంగళపెల్లి తిరుపతి, ముంజంపెల్లి మురళీధర్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ కళ్లెపు శోభ రఘుపతిరావు, కోఆప్షన్ మెంబర్లు బేతోజు వజ్రమణి, దొంగల ఐలయ్య, భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మండల విద్యాసాగర్ రెడ్డి, పోలుసాని లక్ష్మీనరసింహారావు, బండారి రవి, బీబీచారి, ఆకుదారి రాయమల్లు, నాగుల దేవేందర్ రెడ్డి, మెతు తిరుపతిరెడ్డి, మాడ హరీశ్‌రెడ్డి, బుర్ర రాజు, పోలవేణి అశోక్, నలిగేలి సతీశ్ కుమార్, ప్రవీణ్ కుమార్, మచ్చ భద్రయ్య, పూర్ణచంద్రారెడ్డి, బాలరాజు, శ్రీకాంత్ పటేల్, కవ్వంపెల్లి శేఖర్, సుధాకర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల(మొగుళ్లపల్లి) : ఆరు గ్యారెంటీలు అమలు కావాలన్నా, కాంగ్రెస్ మెడలు వంచాలన్నా.. ప్రశ్నించే గొంతుక, పోరాడే బీఆర్ఎస్‌ను గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మండల కేంద్రంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనే కావాలని కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఆదివారం వరంగల్‌లో బైక్ ర్యాలీలో భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేశ్, పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు అన్నారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఉద్యమం ఊపిరి : ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత

ములుగు రూరల్ : ఉద్యమమే ఊపిరిగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉందని మానుకోట ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కవిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు కార్యాలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు కొత్త కాదన్నారు. కార్యక్రమంలో గోవిందరావుపేట జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మండల కోఆర్డినేటర్ పాలెపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పోరిక గోవింద్‌నాయక్, గండ్రకోట సుధీర్‌యాదవ్, గై అశోక్, కాకులమర్రి ప్రదీప్‌రావు, వీ సత్యనారాయణ, మేర్గు సంతోష్, గడ్డమీది భాస్కర్, బైకాని ఓదేలు, మోహన్, రాజు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు పటిష్ట చర్యలు

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి ■ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

సమావేశంలోమాట్లాడుతున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 28 : పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు నిర్భయంగా ఓటువేసేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం వర్టికల్, సైబర్ క్రైమ్ డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్‌బాబు, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 27: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హర్‌రావు మండలంలో శనివారం అత్యధికంగా 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, జిల్లా పరిధిలోని చిట్యాలలో 44.1 డిగ్రీలు, రేగొండలో 43.4, గణపురంలో 43.1, మహదేవ్‌పూర్‌లో 43.3, కాటారంలో 44.3, మహాముత్తారంలో 42.8, టేకుమట్లలో 41, మొగుళ్లపల్లిలో 43.2, పలిమెలలో 43.3, భూపాలపల్లిలో 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వివరించారు.

మే 2 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 27 : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మే 2లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా నోడల్ అధికారి కే దేవరాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఫెయిల్ విద్యార్థులు, ఇంప్రూమెంట్, రివాల్యుయేషన్, రీకౌంట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి మే 2 వరకు అవకాశం ఉందని తెలిపారు. వారి వారి కళాశాలల్లో ఫీజు చెల్లించాలని సూచించారు. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.

మూడో రోజు ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 27: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో శనివారం నిర్వహించిన ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో ఎన్ రాంకుమార్, జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం నిర్వహించిన పదో తరగతి గణిత శాస్త్రం పరీక్షకు 254 మంది విద్యార్థులకు గాను 221 మంది, ఇంటర్ రాజనీతి శాస్త్రం పరీక్షకు 291 మందికి 252 మంది విద్యార్థులు, సాయంత్రం నిర్వహించిన రసాయన శాస్త్రం పరీక్షకు 84 మందికి గాను 70 మంది విద్యార్థులు హాజరైనట్లు వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మూడు కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లు, నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు.

ప్రధాన రహదారిపైనే లారీల పార్కింగ్

ఇబ్బంది పడుతున్న వాహనదారులు, ప్రజలు

రహదారిపైనే పార్కింగ్ చేసి ఉన్న లారీలు

మహదేవపూర్, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలో లారీ డ్రైవర్లు నిత్యం ప్రధాన రహదారిపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఇతర వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల బొమ్మాపూర్ గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే నిలిపి ఉన్న డీసీఎం వ్యాన్ కారణంగా మండల కేంద్రానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి, మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో నిలిపి ఉన్న ట్రాక్టర్ వల్ల ఎడపల్లి గ్రామానికి చెందిన ఓ నాయకుడు ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే. అయినప్పటికీ పలువురు భారీ వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎక్కడపడితే అక్కడ నిలపడంతో అటుగా వెళ్లే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి, ఇష్టారీతిన వ్యవహరించే వారిపై చర్యలు తీసుకొని, ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

చిట్యాల, ఏప్రిల్ 27 : మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. శనివారం ఎంపీపీ దావు వినోద అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశానికి సభ్యులు గైర్హాజరు కావడంతో వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు కాగా అధికారులతో మాట్లాడారు. వేసవిలో నీటి కొరత లేకుండా ప్రత్యేక అధికారులు అందుబాటులో ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు. జడ్పీటీసీ గొర్రె సాగర్, తహసీల్దార్ మోయిద్దీన్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న మేనేజర్ భాను ప్రసాద్

సింగరేణి కార్మికులకు కౌన్సెలింగ్

గణపురం, ఏప్రిల్ 27 : సింగరేణి కేటీకే 8 ఇంక్లైన్ గనిలో ఇటీవల తక్కువ హాజరు ఉండి విధులకు గైర్హాజరైన ఉద్యోగులు, కార్మికులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మేనేజర్ భానుప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, ఓఎస్ కిరణ్, పిట్ సెక్రటరీలు శంకర్, రాజేశ్ పాల్గొని ఉద్యోగుల సంక్షేమంపై సంస్థకు ఉన్న నిబద్ధత గురించి వివరించారు. సింగరేణి ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

మాదిగల అణచివేతకు సీఎం కుట్ర

ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు సామ్యేల్

మహదేవపూర్, ఏప్రిల్ 27 : మాదిగల అణచివేతకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు సామ్యేల్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సురేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి సామ్యేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను చిత్తుగా ఓడించి, కాకా కుటుంబాన్ని రాజకీయంగా పాతరేస్తామన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందు, జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేశ్, మండల అధికార ప్రతినిధి రవితేజ, సదానందం, సాగర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటాపూర్, ఏప్రిల్ 27 : చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ అడ్మినిస్ట్రేటర్ లావణ్య, కౌన్సిలర్ కల్పన, పారామెడికల్ స్టాఫ్ రాధ సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిపేట, లక్ష్మీపురం, నర్సింగాపూర్ గ్రామాల్లో సఖీ కేంద్రం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమెన్ హబ్ స్రవంతి, హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక, భాస్కర్ పాల్గొన్నారు.

ముంపు నిర్వాసితులతో సమావేశం

మల్హర్, ఏప్రిల్ 27 : మండలంలోని తీగల వాగు ప్రాజెక్టు ముంపు నిర్వాసితులతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం సమావేశమయ్యారు. ఈ మేరకు మండలంలోని అడ్వాలపల్లిలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని ఏసీఈఎస్ సర్వే జాబితాపై చర్చించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురయ్యే 71 కుటుంబాల జాబితాను సభలో చదివి వినిపించారు. అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, ఇరిగేషన్ డీఈ పాల్గొన్నారు.

చిట్యాలలో చలివేంద్రం ప్రారంభం

చిట్యాల, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు కొత్తూరి రామ్‌రెడ్డి, మాస్ రాజయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో గాజర్ల అశోక్, ప్రకాశ్‌రెడ్డి, గూట్ల తిరుపతి, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, నాయకులు దొడ్డికిష్టయ్య, గుండెకారి శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కొత్తపల్లి రాము, చింతల మహేందర్, జర్నలిస్టులు చింతల రమేశ్, రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిని పట్టా చేయించుకున్నారా ?

- వారసత్వ రాజకీయాలకు ఓటుతో చెక్
- ఎన్నికల ప్రచార నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణ



తాడిచర్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్హర్, ఏప్రిల్ 27 : తాత నుంచి మనవడి దాకా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచి గడ్డం కుటుంబం ఆస్తులు కూడబెట్టుకుందే తప్ప ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమీ లేదని ఇకనైనా వారసత్వ రాజకీయాలకు ఓటుతో సమాధానం చెప్పి పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుందామని బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కమిటీ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి వెంకటరమణ అన్నారు. మండలంలోని తాడిచర్లలో శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం తాడిచర్ల, చిన్నతూండ్లలో గడపగడపకూ ప్రచారం ప్రారంభించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ ప్రజలను నమ్మించి మోసం చేయడానికే ఆ పథకాలను వాయిదా వేస్తూ వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంను తెచ్చుకొని పదేండ్లలో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పల్లెను కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. ప్రజలు ఎవరూ కేసీఆర్‌ను వద్దనుకోలేదని, బీఆర్ఎస్ పథకాలకు కొసరు కలిపి కాంగ్రెస్ వాళ్లు ఇస్తామంటే ఆశ పడ్డారే తప్ప ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇప్పుడు తప్పు తెలుసుకొని ప్రజలు దాన్ని దిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పదేండ్లలో ఎక్కడా ఒక్క ఎకరం కూడా ఎండలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మళ్లీ పదేండ్ల కిందటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తే ఆయన వెళ్లి తండ్రికి అప్పగించి మళ్లీ వ్యాపారాలు చూసుకుంటాడే తప్ప ప్రజలను చూసుకోడన్నారు. కార్యక్రమాల్లో సింగిల్ విండో చైర్మన్ చెప్యాల రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘువరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మల్క రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధు, తాజుద్దీన్, సిద్ధులు, గుమ్మడి రవి, రాజేశ్వరరావు, యాదగిరి, సాంబయ్య, తాండ్ర మల్లేశ్, మల్క ప్రసాద్, మామిడి గట్టయ్య, శ్రీధర్, రాజేశం, నిఖిల్, నవీన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయండి

త్వరలో రెండో విడుత శిక్షణ తరగతులు ■ కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 27: పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు సిబ్బందికి 14 రకాల వస్తువులతో కూడిన ఒక ప్రత్యేకమైన కిట్‌ను అందించాలని సూచించారు. మే 1,2,3 తేదీల్లో పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకు రెండో విడుత శిక్షణ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం గర్భస్థ లింగ నిర్ధారణ చర్యలపై జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావుతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ దవాఖానాలో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. సమావేశంతో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో నరేశ్, డీపీఆర్వో శ్రీనివాస్, డీపీవో నారాయణ రావు, డీఎంహెచ్వో మధుసూదన్, ఆర్డీవో మంగీలాల్, అదనపు వైద్యాధికారి డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

ఉమాశంకర్ ప్రసాద్ సేవలు అభినందనీయం..

ట్రైనీ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సేవలు అభినందనీయమని, తన శిక్షణ కాలంలో అంకితభావంతో పనిచేశారని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఉమాశంకర్ ప్రసాద్ శిక్షణ ముగిసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉమాశంకర్ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.

వంద శాతం పోలింగ్ జరిగేలా చూడాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగురూరల్, ఏప్రిల్ 27 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 100 శాతం పోలిం గ్ జరిగితేనే నిజమైన ప్రజాస్వామ్యం వచ్చినట్లని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు, వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనేది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళలకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 85 ఏళ్లు దాటిన వారు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం ఉందన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

కాటారం, ఏప్రిల్ 27 : మద్యం మత్తులో భార్యతో గొడవపడి క్షణికావేశంలో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. కాటారానికి చెందిన దుగ్యాల రాజయ్య(46), చిలకమ్మ దంపతులకు ఇద్దరు పిల్లలుండగా పెళ్లిళ్లు చేశారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా రాజయ్య ఎలాంటి పని చేయకుండా తరచూ మద్యం తాగి భార్యతో గొడవ పడుతుండేవాడు. శుక్రవారం కూడా అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చిన రాజయ్యను భార్య చిలకమ్మ మందలించింది. కోపంతో బయటకు వెళ్లిన రాజయ్య క్షణికావేశంలో పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికుడు కూర సమ్మయ్య 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించారు. శనివారం చికిత్స పొందుతూ రాజయ్య మృతి చెందాడు. చిలకమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రేపు కుమ్మరి సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

కృష్ణకాలనీ, ఏప్రిల్ 27 : కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికూడ జయంత్ ఆదేశాల మేరకు సోమవారం సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షుడు జయంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓదేల చందర్‌రావు హాజరవున్నారని పేర్కొన్నారు.

అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు దగ్ధం

ములుగురూరల్, ఏప్రిల్ 27 : అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు దగ్ధమైన సంఘటన ములుగు మండలం కొత్తూరు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కస్తూరి లక్ష్మి ఇంట్లో వంట చేస్తుండగా పొయ్యిలోని మంటలు ఇంటికి అంటుకున్నాయి. అవి భారీగా చెలరేగడంతో పక్కనే ఉన్న కస్తూరి ఐలేశ్, కస్తూరి నాగార్జునకు చెందిన ఇళ్లకు సైతం వ్యాపించాయి. దీంతో రెండు ఇళ్లు సారి అంటుకోవడంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేసిన గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చే లోపు ఇంట్లో ఉన్న వస్తువులు అన్నీ కాలిపోయి బూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. కాగా, సర్వం కోల్పోయి రోడ్డున పడిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నార్లాపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు

తాడ్వాయి, ఏప్రిల్ 27 : మండలంలోని నార్లాపురంలో శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడారు. ఉచిత న్యాయం, కుటుంబ తగాదాలు, రైతుల సాగు చట్టాలు, పోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిసెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, డీఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి శిక్షణకు కోచ్‌లు దరఖాస్తు చేసుకోవాలి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 27 : ఏటా వేసవిలో నిర్వహించనున్న ఉచిత శిక్షణ శిబిరాలకు కోచ్‌ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల ఒకటి నుంచి నెల రోజుల పాటు 10 కేంద్రాలు నిర్వహిస్తున్నామని ఉత్సాహవంతులైన కోచ్‌లు తమ పూర్తి వివరాలతో ఈనెల 29 సాయంత్రం 4 గంటల లోపు కలెక్టరేట్ ఆవరణలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిజికల్ డైరెక్టర్లు(పీడీ), వ్యాయమా ఉపాధ్యాయులు(పీఈటీ), జాతీయ స్థాయి సీనియర్ క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు 96180 11096, 83285 77652 నంబర్లలో సంప్రదించాలని రఘు కోరారు.

ఆంగ్ల భాష బోధనపై శిక్షణ

ములుగురూరల్, ఏప్రిల్ 27 : ములుగు జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆంగ్ల భాష బోధనపై 40 రోజుల పాటు నిర్వహించే ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శిక్షణ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతీ విద్యార్థి తెలుగు మాట్లాడిన విధంగా ఇంగ్లిష్ మాట్లాడేలా ఉపాధ్యాయులు బోధించేందుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో 150 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని వివరించారు.



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

CHANGE OF NAME
I, VELUPULA KARUNAKAR (New Name), previously called VELPULA KARUNAKAR (Old Name), resident of H.No. 23-6-69/6/2, Vinayaka Colony, Shayampet, Hunter Road, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

PLOT FOR SALE
★121 గజాలు ప్లాటు 3 లక్షలు, EMI రూ. 10,000/- ప్రతి నెల ఒకరికి ప్లాటు, ఎలక్ట్రిక్ స్కూటర్, గోవా టూర్ ఉచితంగా పొందండి. ఫోన్: 9128245456.
NT-97222

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-323248

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840

శ్రీకృష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా|| 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ|| 10 గం.ల నుండి రా|| 8.30 ని.ల వరకు. Dr. A. APARANJI MD (Ayu), Cell: 8106820311, 9676729606
NTW-323305

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం||ల సేవలు అందించబడును. సంప్ర|| 6281476205, 9440325526
KMM_11634

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565